بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 23.12.2022 (Telugu)**

# ఖాదియాన్‌తో పాటు అఫ్రీకాలోని కొన్ని దేశములలో జల్స సాలానా ప్రారంభమగుతున్న నేపథ్యములో జమాఅత్ సభ్యులకు విశ్వాసము, నమ్మకము, వినయ, విధేయతలో ప్రగతి చెందుటకు పలు ఉపదేశములు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 23.12.2022 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

నేటి నుండి ఖాదియాన్‌తో పాటు అఫ్రీకాలోని కొన్ని దేశములలో వార్షిక బహిరంగ సభలు ప్రారంభమగుతున్నవి. ప్రతి దేశములోని సభలను అల్లాహ్ తఆలా అన్ని రకాలుగా శుభదాయకము చేయుగాక! ఆదివారము రోజున ఖాదిఆయన్ సభనుద్దేశించి నేను ఇన్షాఅల్లాహ్ ప్రసంగించెదను. ఇందులో మిగతా ఏడెనిమిది అఫ్రీకన్ దేశములు కూడ పాల్గొంటాయి. ఈ దేశములన్నిటిని ఎమ్.టి.ఏ. మాధ్యమముతో ప్రత్యక్ష్యంగా కలుపుటకు ప్రయత్నించబడును. నేడు ఆయా దేశములలో అందరు ఒకే చోట సమావేశమై ఖుత్బా వింటున్నారు కావచ్చును. కావున ఈ తరుణంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అవతరణ, జమాఅత్ ఉద్దేశము గురించి చేసిన వివిధ ఉపదేశములను వారి (అ) పదములలోనే ప్రస్తావించుట సముచితమని నేను భావించాను. అనేక నూతన అహ్మదీయులు, నవతరం ఈ సభలలో పాల్గొందురు. కనుక ఈ విషయములను వారు తెలుసుకొనుట కూడ అనివార్యమే. తద్వారా వారు ఈ రోజులలో వారి (అ) అవతరణ, తమ బాధ్యతల అవగాహన తెలుసుకొందురు.

ఈ సంస్థ స్థాపన ఉద్దేశమేమిటి, ఎందుకు ఈ కాలములో దీనిని స్థాపించుట అనివార్యమైనది? హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇదెంతో పవిత్రమైన కాలము. ఎందుకనగా అల్లాహ్ తఆలా ఈ క్లిష్టమైన రోజులలో కేవలం తమ శుభముతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును బహిర్గతపరచుటకు పవిత్రమైన సంకల్పముతో పరోక్షముగా ఇస్లాం సహకారమునకు నిశ్చయించి, ఒక సంస్థను స్థాపించెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇంతకంటే ఎక్కువ అవమానపర్చి, దూషించిన కాలము మరొకటి ఉన్నట్లయితే ఇస్లాం బాధ తమ హృదయములలో ఉన్న ప్రజలు చెప్పండి. పవిత్ర ఖుర్‌ఆన్ కూడ అవమానమునకు గురయ్యెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము అల్లాహ్ తఆలాకు ఇష్టము లేదా! ఇంతగా దూషించబడినను అతడు ఏదేని ఆకాశ సంస్థను స్థాపించి, ఇస్లాం వ్యతిరేకుల నోరు మూయించి, వారి సల్లం గౌరవము, పవిత్రతను

ప్రపంచములో వ్యాపింపజేయడా! వాస్తవానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అల్లాహ్ తఆలా తాను స్వయంగా, అతని దేవదూతలు దురూద్ పంపుతున్నారు. దీనినే బహిర్గతము చేయాలని అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి, ఈ సంస్థలో చేరిన మనము మన స్థితులను చక్కదిద్దుకొనడమే కాక మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుట మన కర్తవ్యము. ఈ రోజులలో ప్రత్యేకంగా దురూద్ పంపుటకు శ్రద్ధ చూపవలెను. మనము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అధికాధికముగా దురూద్ పంపినప్పుడే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రస్తావించిన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ, మర్యాదలను స్థాపించు లక్ష్యము నెరవేరును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అవతరణ ఉద్దేశమును ప్రస్తావిస్తు ఇట్లనిరి. అదృశ్యమైన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవమును మరల స్థాపించుటకు, పవిత్ర ఖుర్ఆన్ సత్యమును ప్రపంచమునకు మరల చూపించాలని నేను పంపబడ్డాను. ఈ పని మొత్తం జరుగుతుంది, కాని కండ్లకు గుంతలు కట్టుకున్న వారు దీనిని చూడలేరు. నిశ్చయముగా ఈ సంస్థ ఇప్పుడు సూర్యుని వలె ప్రకాశిస్తున్నది, ఈ సంకేతములు, చిహ్నాములకు సాక్షులుగా ఎంత మంది వున్నారనగా వారందరిని ఒక చోట చేర్చినచో వారి సంఖ్యకు సమానంగా భూమండలంలోని ఏ చక్రవర్తి సైన్యము కనిపించదు. ప్రపంచములోని వివిధ దేశములలోని సభలలో వేలాది అహ్మదీయులు పాల్గొంటున్న సంకేతము కూడ ఆయా సంకేతములలోని ఒకటి. వారు (అ) ఇట్లనిరి. ఈ సంస్థ సత్యమునకు ఎన్ని రూపములు గలవనగా వాటన్నిటిని ప్రస్తావించుట కూడ సులభమైన విషయము కాదు. ఎందుకనగా అతి ఘోరంగా ఇస్లాం అవమానించబడెను. ఈ అవమానమునకు సమానంగా అల్లాహ్ తఆలా ఈ సంస్థ గౌరవమును చూపించెను.

మరల వారిట్లనిరి. ఈ కాలము కూడ ఆధ్యాత్మిక యుద్ధ కాలము. షైతాన్‌తో యుద్ధము మొదలైనది. షైతాన్ తన సంపూర్ణ ఆయుధములు, కుట్రలతో ఇస్లాం కోటపై దాడులకు పాల్పడుతున్నది. ఇస్లాంను ఓడించాలని అది భావిస్తున్నది. కాని షైతాన్‌తో జరుగుతున్న ఈ చివరి యుద్ధములో అల్లాహ్ తఆలా దానిని ఓటమికి గురి చేయుటకే ఈ సంస్థను స్థాపించెను. కావున ఈ విషయము ప్రతి అహ్మదీకి అతని బాధ్యత గురించి సూచిస్తుంది. ఇంకా వారిట్లనిరి. అతనిని గుర్తించే వారికి శుభాకాంక్షలు. ఇంకా కొద్ది కాలమే మిగిలి వున్నది. ఇప్పుడే పుణ్యము లభించును. కాని అల్లాహ్ తఆలా ఈ సంస్థను సూర్య కాంతి కంటే గొప్పగా కాంతింపజేయు సమయము త్వరలోనే వస్తుంది. కాని అప్పుడు విశ్వాసము పుణ్య కారణము కాదు. పశ్చత్తాప ద్వారము మూసివేయునట్లగును. నేడు మసీహ్ మౌవూద్ (అ)ను స్వీకరించే వారు అదృష్టవంతులు. ఎందుకనగా వారు వ్యతిరేకతను ఎదుర్కొని అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుతున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. కేవలం స్వీకరించడంతో సరిపోదు. వాస్తవానికి పవిత్ర మార్పు ఏర్పడుట, స్వచ్ఛమైన దైవ ఏకత్వమును ఆచరించు మానవులుగా సిద్ధమగుటయే అసలు ఉద్దేశము. అప్పుడు అల్లాహ్ తఆలా అనుగ్రహము పెరుగతూ పోవును. అల్లాహ్ తఆలాతో భయపడుతు, అతని మార్గ అన్వేషములో ప్రయత్నిస్తు, దుఆలు చేస్తున్నచో అల్లాహ్ తఆలా తన చట్టము

وَالَّذِيْنَ جَاهَدُوْا فِيْنَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا (అల్ అన్కబూత్:92) అనగా 'మాతో కలియుటకు ప్రయత్నించు వారికి మేము తప్పక మా మార్గముల వైపు వచ్చుటకు వీలు కలిగింతుము' మేరకు తన మార్గమును చూపును. మానవుడు పవిత్ర హృదయము, సత్యముతో అక్రమ మార్గములన్నిటిని తనపై మూసుకొని అల్లాహ్ తఆలా సమక్షములో చేతులు చాపడో అప్పటి వరకు అతను అల్లాహ్ తఆలా సహాయ, సహాకరము పొందుటకు అర్హుడు కాలేడు. ఒకరి హృయదము అన్ని రకాల మానసిక కోరికల నుండి పవిత్రమైనట్లు అల్లాహ్ తఆలా చూసినప్పుడు అతని కొరకు తన దయానుగ్రహ ద్వారములను తెరుస్తాడు. అతణ్ణి తన నీడలో తీసుకొని తాను స్వయంగా అతని పోషణ బాధ్యతలను తీసుకుంటాడు. అతని హృదయములోని ఏదేని కోణములో అన్యారాధన, దురాచార భాగమున్నచో అతని దుఆలను, ప్రార్థనలను అతని ముఖాన త్రిప్పి కొట్టుతాడు.

అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ ఆదర్శమును పాటించుట, వారి మాదిరిగా వినయము, విధేయతను కల్పించుకోవాలని సూచిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించి, దీనిని బలపరుస్తు వందలాది సంకేతములను బహిర్గత పరచెను. ఎదుకనగా ఈ సంస్థ అనుచరుల సంస్థగా మారాలని, మరల ఉత్తమ కాలము రావలెనని అతడు ఉద్దే శించెను. ఈ సంస్థలో ప్రవేశించువారు اٰخَرِيْنَ مِنْهُمْ అనగా చివరి కాలములోని వారిలో చేరుతారు. కావున వారు అసత్య పనులను పూర్తిగా వీడి తమ శ్రద్ధను పూర్తిగా అల్లాహ్ తఆలా వైపు మరల్చుకోవలెను.

ఇస్లాంలో మూడు కాలములు గడిచినవి. మొదటిది ఆరంభ మూడు శతాబ్దములు, ఆ తర్వాత **ఫైజె ఆవజ్** అనగా దుష్టత్వ కాలము. దాని గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వారు నాకు చెందిన వారు కాదు. నేను వారికి చెందిన వాడను కాను. మూడవ కాలము మసీహ్ మౌవూద్ (అ) కాలము. వాస్తవానికి ఇది దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలమే. అనుచరుల కాలము కాక మరొక్క కాలము కూడ వుండునని, వారి కర్మలు భిన్నంగా వుండునని اٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ (అల్ జుముఅహ్:4) అనగా 'వీరు గాక, వీరితో ఇంత వరకు కలియని మరొక జాతిలో కూడ అతడు ఇతనిని పంపును' ద్వారా స్పష్టమగుతుంది. గత వెయ్యి సంవత్సరములలో ఇస్లాం అనేక కష్టములకు గురయ్యెను, ధర్మము క్షీణించెను, కొదరు తప్ప అందరు ఇస్లాంను వీడిరి, అనేక వర్గములు పుట్టుకొచ్చినవి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అనుచరుల సమూహము వలె మరో పెద్ద సమూహమును సిద్ధము చేయాలని ఇప్పుడు అల్లాహ్ తఆలా సంకల్పించెను. అల్లాహ్ తఆలా స్థాపించిన సంస్థ క్రమేణ అభివృద్ధి చెందుట అతని ప్రకృతి చట్టము. అందుకే మన సంస్థ కూడ క్రమేణ, వ్యవసాయము వలె ప్రగతి చెందును. దీని ఉద్దేశములు, లక్ష్యములు కూడ భూమిలో నాటబడిన బీజమును పోలి వున్నవి. అల్లాహ్ తఆలా ఏ లక్ష్యముల వరకు దీనిని చేర్చదలచెనో అవింకా చాలా దూరమున్నవి. దైవ ఏకత్వ అంగీకారము, దైవ స్మరణ, తమ సోదరుల హక్కులు చెల్లించుటలో ఒక ప్రత్యేక విధానము ఏర్పడనంత వరకు అల్లాహ్ తఆలా ఆశించిన లక్ష్యములు నెరవేరవు. ఈ ఉద్దేశములను పొందుటకు మనము కృషి చేయవలెను. అప్పుడే మనము జమాఅత్ ప్రగతిని చూడగలము.

పవిత్ర ఖుర్ఆన్ను ప్రత్యేక శ్రద్ధతో, అర్థము చేసుకుంటూ చదవాలని సూచిస్తు హజ్రత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ మాజీ గ్రంథములు, ప్రవక్తలపై ఉపకారము చేసెను. ఎందుకనగా కథల రూములో వున్న వారి బోధనలకు అదొక విజ్ఞాన స్థాయి కల్పించెను. పవిత్ర ఖుర్ఆన్‌ను ఎవరైనా పఠించనంత వరకు ఆయా కథలు, కథణముల ద్వారా మోక్షము పొందలేడు. ఎందుకనగా తీర్పు వెలువడించు శాసన స్థాయి పవిత్ర ఖుర్ఆన్‌కు మాత్రమే గలదు. అల్లాహ్ తఆలా ఆదేశించినట్లు మేము పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణ కాంతి, వివేకము, విజ్ఞానమని నమ్ముతున్నందుకే మా వ్యతిరేకులు మాకు విరోధంలో దూకుడును ప్రదర్శిస్తున్నారు. పవిత్ర ఖుర్ఆన్‌ను తత్వమని భావిస్తు అధికంగా పఠించండి. కావున దీని విజ్ఞానములు, అర్థములు, విశ్లేషణ వైపు ప్రతి అహ్మదీ శ్రద్ధ చూపవలెను.

కనుక వారి ఉపదేశములను పాటించుట మన కర్తవ్యము. ఇది చాలా ముఖ్యమైన విషయము. లేనిచో బైఅత్‌తో ఎలాంటి ప్రయోజనము కలుగదు. వారింకా ఇట్లనిరి. ఇప్పుడు మీరు పశ్చత్తాపమును వ్యక్తపరచినారు. కావున ఈ పశ్చత్తాపము వలన మీరెంత పవిత్రులుగా మారినారో అల్లాహ్ తఆలా చూడదలచినాడు. అనుక్షణం ఇస్తిగ్ఫార్ చదవండి. ప్రస్తుతం హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం దుఆ తరచుగా చదవవలెను. رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا ۚ وَاِنْ لَّمْ تَغْفِرْلَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ఈ దుఆ మొదట్లోనే ఆమోదించబడెను. నిర్లక్ష్యముతో జీవితము గడపకండి. నిర్లక్ష్యముతో జీవితము గడుపు వ్యక్తి ఘోర ఆపదలో చిక్కుకోకుండా వుంటాడనే నమ్మకము అస్సలు లేదు. ఏదియును దైవ అనుమతి లేనిదే సంభవించదు. నాకు ఈ దుఆ దైవవాణి ద్వారా తెలుపబడెను. **రబ్బి కుల్లు షైఇన్ ఖాదిముక రబ్బి ఫహ్ఫజ్నీ వన్సుర్నీ వర్‌హమ్నీ** అను దుఆను కూడ చాలా చదవండి. షైతాన్ నుండి దూరముంటూ అల్లాహ్ తఆలా శరణములో వచ్చుటకు మనము కృషి చేయవలెను. మనందరిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎలా సిద్ధము చేయాలని ఆశించినారో అలా మనమున్నామా లేమా అని గమనించవలెను. లేనిచో మనము అనుక్షణం అందుకు ప్రయత్నించవలెను, దుఆ చేస్తుండవలెను.

చివరలో హుజూరె అన్వర్ (1) గౌరవనీయులైన ఫజల్ అహ్మద్ డోగర్ గారు జామిఅ అహ్మదియ్య యు.కె. ఉద్యోగి (2) గౌరవనీయులైన మలక్ మన్సూర్ అహ్మద్ ఉమర్ గారు మురబ్బి సిల్సిల రబ్వా మరియు (3) గౌరవనీయులైన ఈసా జోజఫ్ గారు ముఅల్లిమ్ సిల్సిల గేంబియా గారి మరణ వార్త తెలిపి, వారి సద్గుణములు, జమాఅత్ సేవలను ప్రస్తావిస్తు జనాజ నమాజ్ చదివిస్తానని ప్రకటించిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*